మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# రేపటి నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- గ్రేడ్ ఏ ధాన్యానికి రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 మద్దతు ధర
- జిల్లాలో 32 కొనుగోలు కేంద్రాలు
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 30 ప్రభాతవార్త :** 2023,24 యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 1 నుండి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో యాసంగి 2023,24 వరిధాన్యం కొనుగోలుపై ఐకెపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) కొనుగోలు కేంద్రాల ఇంఛార్జిలు, వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు, మిల్లర్లతో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1న జిల్లాలో అన్ని మండలాలలో 34 కేంద్రాలు ప్రారంభించేందుకు అన్నిఏర్పాట్లు చేయాలని అన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో 190 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐకెపి ద్వారా 98 కేంద్రాలు, పిఎసిఎస్ ద్వారా87, డిసిఎంఎస్ ద్వారా 4,మెప్మా ద్వారా 1 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలో వేసవి దృష్ట్యా నీడ కల్పించేందుకు టెంట్, త్రాగునీరు, కుర్చీలు, విద్యుత్ సదుపాయం కల్పించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్‌లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాల, ప్యాడి క్లీనర్‌లు ఏర్పాటు చేసుకుని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాల ననుసరించి తేమశాతం, నాణ్యత ప్రమాణాలు వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు ధృవీకరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, మిల్లులోధాన్యం ఎగుమతి, దిగుమతికి తగిన సంఖ్యలోహమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రవాణా చేసేందుకురవాణా కాంట్రాక్టర్ ద్వారా లారీలను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులు వాహనం పంపించాలని, మిల్లు వద్ద మిల్లర్లు జాప్యం చేయకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. ధాన్యం తూకం విషయంలో నిర్దే శించిన మేరకు నిబంధనలుపాటించాలని అన్నారు.ధాన్యంకొనుగోలులో గతంలోఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంఛార్జిలకు సూచించారు.ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత ఎపిఎంలు, సంబంధిత సహకారశాఖ సహారిజిస్ట్రార్‌లపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ధాన్యంసగటు నాణ్యతా ప్రమాణాలప్రకారం తేమ, తాలుశాతం సరిగా ఉండేలా చూసుకో వాలని,ఈ విషయంపై కొనుగోలు కేంద్రాలనిర్వాహకులు రైతులకు అవగాహనకల్పించాలని కోరారు.రైతుల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ ధాన్యా నికి రూ. 2203 మద్దతు ధరను, సాధారణ రకానికి రూ.2183 మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ మద్దతు ధరల పట్టికలతో కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసిరైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులుఎవరు ప్రారంభించ కూడదని అలాగే ప్రారం భంలో ప్రజా ప్రతినిధు లెవరు పాల్గొనకూడదని స్పష్టం చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి రాజకీయ పరమైన ఫ్లెక్సీలు ఉండకూడదని, ఈ విషయంలో నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో పౌరసరఫరాలు, డిఆర్‌డిఎ,వ్యవసాయ, జిల్లా కోఆపరేటివ్, మార్కెటింగ్, తూని కలకొలతలు, ట్రాన్స్‌పోర్టు శాఖలు సమన్వ యంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండాచూడాలని చెప్పా రు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్‌ప్రవీణ్, డిఆర్‌డిఓలు నర్సింహులు,డిసిఓపద్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్



హాజరైన అధికారులు

# స్వర్ణమ్మపై అవిశ్వాస తీర్మాణం..!

- మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మాణం కోరిన నేతలు
- జిల్లా కలెక్టర్ రవినాయక్‌కు లేఖ అందజేసిన జెడ్పీటీసీలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి30, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలని కోరుతూ జెడ్పీటీసీలు కలెక్టర్‌కే లేఖ అందజేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్యతోపాటు పలువురు జెడ్పీటీసీలు మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవి నాయక్‌కు కలెక్టరేట్‌కు నోటీసులు అందజేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఆమె కాంగ్రెస్‌లో చేరడాన్ని తప్పుపడుతూ బీఆర్ఎస్ జెడ్పీటీసీలు ఈ నిర్ణయం తీసుకున్నారు, ఈమేరకు జెడ్పీటీసీలు జడ్చర్ల జెడ్పీటీసీ యాదయ్య, నవాబుపేట రవీందర్‌రెడ్డి, మిడ్జిల్ శశిరేఖ, మూసాపేట ఇంద్రయ్యసాగర్,కోయిలకొండ విజయ భాస్కర్,సీసీకుంట రాజేశ్వరి, గండీడ్‌శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర అన్నపూర్ణ, హన్వాడ విజయ నిర్మల, బాలానగర్ జెడ్పీటీసీ కల్యాణితోసహా 11మంది జెడ్పీటీసీలు కలిసి అవిశ్వాస తీర్మణం లేఖను అందజేశారు, ఇప్పటివరకు మొత్తం 13మంది అవిశ్వాసానికి మద్దతు తెలిపినట్లు తెలిసింది.



కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణ లేఖను అందజేస్తున్న జెడ్పీటీసీలు

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**వనపర్తి ప్రతినిది, మార్చి 30, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ మహిళ డిగ్రీ గురుకుల కళాశాల నందు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా యువతులకు స్వీప్ యాక్టివిటీస్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రెవెన్యూ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడం జరిగింది.దానితోపాటు ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలుసుకొని సరైన నాయకున్ని ఎంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందన్న విషయాన్ని అందరికి తెలియజేయాలి. అదేవిధంగా గ్రామాలలో ఓటింగ్ శాతం కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ పట్టణ ప్రాంతల్లో ఇంకా మెరుగుపడవలసిన అవసరంఎంతైనా ఉందని దానికి తోడు నేటి యువత కొత్తగా ఓటు వేస్తున్న వారు ఈవీఎంలలో జాగ్రత్తగాఓటు వేయాలని అదేవిధంగా సరైన నాయకున్ని ఎన్నుకోవడానికి మనం తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడు మాత్రమే మనం ఏదైతే కోరుకుంటున్నామో అలాంటి సమాజం ఏర్పడటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి వద్యావంతులైన వాళ్ళు ఇంకాఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే బిఎల్ఓ ల ద్వారా ఓటు నమోదు చేసుకొని తమ ఓటు హక్కును కూడా చెక్ చేసుకొని దానితోపాటు ఎవరైనా ఓట్లు సందర్భంగా ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు వస్తే మీ దృష్టికి వస్తే సి విజిల్, మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1950 కి గ్రీవెన్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేయాలని అదేవిధంగా భారతఎన్నికల వ్యవస్థలో ఓటుఅనేది ఒక ప్రధానమైన అంశం కాబట్టి దీనిపైన అందరు అవగాహన కలిగి ఉండి నవ సమాజ నిర్మాణం ఏర్పడాలి అంటే తప్పనిసరిగా మే 13 వ తారీకు ఓటు ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలియజేయడం జరిగింది. సాంస్కృతిక కళాబృందం వారిచే ఓటు హక్కు ప్రాముఖ్యతపై పాటలు పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సీఎం రామ మహేశ్వర్ రెడ్డి గారు, డిసిపిఓ ఎం రాంబాబు గారు, డిహెచ్ డబ్ల్యు కోఆర్డినేటర్ భాస్కర్ గారు, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ మేడం గారు విద్యార్థులు, సాంస్కృతిక కళాబృందం వారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

# బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలరుల రాజీనామా..



పుట్టపాక మహేష్ ఇంట్లో రాజీనామా చేస్తున్న కౌన్సిలర్లు

**వనపర్తి ప్రతినిధి,మార్చి 30,ప్రభాతవార్త:** వనపర్తి పట్టణానికి చెందిన 8 మంది కౌన్సిలర్ లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నిరంజన్ రెడ్డికి షాకిచ్చారు.మున్సిపల్ లో ఉన్న బిఆర్ఎస్ కౌన్సిలర్‌ల రాజీనామాలు రోజు ఒక మలుపులు తిరుగుతున్నాయి. గతంలో అధికారంలో ఉండి పదవులు అనుభవించి ఇప్పుడు అధికారం లేదని అధికారం పోయిన తర్వాత డైలీ సీరియల్ స్టోరీ నడుపుకుంటూ వస్తున్నారు.కలెక్టర్ ఆఫీస్ లో చైర్మన్ వైస్ చైర్మన్ పై అవిశ్వాసం తీర్మానం కోసం కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.చైర్మన్,వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా చేసిన గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, మున్సిపల్ ఆఫీసులో రాజీనామా పత్రాలు ఇవ్వడం జరిగింది.ఆ యొక్క రాజీనామాలు కలెక్టర్ ఆమోదంముద్ర పడడం కూడా జరిగింది.తర్వాత బిఆర్ఎస్ పార్టీలో కొందరు చైర్మన్,వైస్ చైర్మన్ పదవి కోసం గ్రూప్ తగాదాలు రావడంతో రెండు భాగాలుగా విడిపోయింది.కౌన్సిలర్లు మొత్తం 15 మంది కౌన్సిలర్లు మా వెంట ఉన్నారు.అన్ని పుట్టపాక మహేష్ అన్ని అన్నారు.కొని వ్యక్తిగత పనుల వల్ల వారు రాలేకపోతున్నారని ఇప్పుడు 8 మంది రాజీనామాలు చేయడం జరుగుతుంది.కేవలం ఇది వ్యక్తిగతంగా కాకుండా నాలుగు సంవత్సరాల రెండు నెలలు వార్డ్ లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని, వార్డులో ఉన్న వారికి డబల్ బెడ్ రూమ్ లు కూడా ఇవ్వలేక పోయాం అన్ని కొరకు గతంలో మేము మాజీ మంత్రికి మా వార్డ్ సమస్యలు మరియు అభివృద్ధి పనుల గురించి ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోలేదని,బిఆర్ఎస్ పార్టీలో మానసిక బాధలు అనుభవించమని కనీసం మున్సిపల్ ఆఫీసులో కూడా ఒక పని కూడ చేపించుకో పోలేపోయామని అన్ని అధికారులు మమ్మల్ని పట్టించుకోలేదని కనీసం కౌన్సిలర్ అనే విలువ లేకుండా పోయిందని.ఆవేదన చెందామని దీని కోసమే మేము రాజీనామా చేశామని అని అన్నారు.శనివారం సాయంత్రం 5 నుంచి 8 గంటలకు మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే తో మేము మీటింగ్ చేసుకొని పక్క హామీతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కాంగ్రెస్ కౌన్సిలర్ల పపోర్టుతో చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను చేపడతామని వారు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్న కౌన్సిలర్ల జాబితా.1.పుట్టపాక మహేష్ 2.భాషా నాయక్ 3. పాకనాటి కృష్ణ 4.నందిమల్ల భువనేశ్వరి 5.సత్యమ్మ 6.చంద్రకళ 7.నక్క రాములు యాదవ్ 8.జంపన్న యాదవ్

# ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** ఈనెల 18న ప్రారంభమైన 10వ తరగతి వార్షిక పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. జిల్లాలోని 250 పాఠశాలల్లో చదువుతున్న మొత్తం 10528 మంది విద్యా ర్థులు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 59 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాశారు. జిల్లాలో 10 పరీక్షలు ప్రారంభం నుంచి చివరి వరకు ఎలాంటి అటుపోట్లుకు తావు లేకుండా పరీక్షలు పకడ్బందిగా నిర్వహించినట్లు డీఈఓ పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షల చివరి రోజు శనివారం సోషల్ పరీక్షకు 10503 మంది విద్యార్థులకుగాను 25 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకుఅన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందిగా పరీక్షలు నిర్వహించినచీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు,10పరీక్షల్లో పాల్గొన్న అధికారులు, సహకరించిన పోలీస్ మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**రేవల్లి,మార్చి 30,ప్రభాతవార్త:** రేవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో పదవ తరగతి విద్యార్థులు విజయవంతంగా పరీక్షలు రాయడం జరిగింది.శనివారం చివరి పరీక్షతో హమ్మయ్య పరీక్షల అయిపోయాయి అంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.స్నేహితులతో కాసేపు ముచ్చట్లు పెట్టుకొని ఉపాధ్యాయులతో సెల్ఫీలు ఫోటోలు దిగారు.అదే విధంగా ఈ కొన్ని రోజుల పరిచయాలలో వివిధ గ్రామాల నుంచి పరీక్షలు రాయడానికి వచ్చిన కొత్త స్నేహితులను అప్యాయంగా పలకరించుకొని వీడ్కోలు తీసుకున్నారు.



# కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకుపోవాలి

- కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలి
- అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**గద్వాల ప్రతినిధి మార్చి 30 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ కు పిలుపునిచ్చారు.మోడీ అన్యాయ ప్రభుత్వం నుంచి ప్రజలు విముక్తి కోరుతున్నారు.అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్,ఉమ్మడి ఏపీ క్యాడర్ విశ్రాంత ఐఎఎస్ అధికారి కొప్పుల రాజు అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవిని 3 లక్షల మెజారిటీతో పార్లమెంటు అభ్యర్థిని గెలిపించుకుందాం అని జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత,మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు.గద్వాల,అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ స్థాయి కన్వీనర్ల శిక్షణ శిబిరం జెడ్పి చైర్‌పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య,ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నాడు గద్వాల జిల్లా కేంద్రంలోని కే.ఎస్.ఇవెంట్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సేంజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్ కొప్పుల రాజు,ఏఐసిసి రోహిత్ చౌదరి,ఏఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్,మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్,మాజీ ఎంపి మందా జగన్నాథం,మాజీ ఎమ్మెల్యే వి.ఎం.అబ్రహాం,రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,టిపిసిసి పవన్ మల్లధీ,సందీప్,సంతోష్ రుద్ర,ఓబిసి అధ్యక్షుడు నల్లారెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఇసాక్ హాజరైనారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తిగా కొందరి వ్యాపారవేత్తల లాభాల పెరుగుదల కోసం దేశాన్ని నడిపిస్తోందని రైతులు,యువత, మహిళలు,దళిత, ఓబి సి,బహుజన,గిరిజన, మైనారిటీ చిన్న వ్యాపారవేత్తలు దేశంలో పేద లందరికి అన్యాయం చేస్తుందన్నారు. కర్ణాటక,తెలంగాణ ఎన్నికలలో చేసిన వాగ్దానా లన్నింటిని అమలు చేయడం ప్రారంభించిందని ప్రముఖులు సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తున్నా 5 గ్యారంటీ పథకాలను ప్రజలలోకి తీసుకొని పోవాల్సి న భాద్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని,బూత్ లెవెల్‌లో ప్రణాళిక బద్దంగా ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో పని చేస్తే నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్య ర్థి మల్లు రవిని 3లక్షల పైగా మెజారిటీతో గెలుపించుకోవడం ఖాయమని,నేటి నుండి ఓటర్లకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని బూత్ లెవెల్ ఏజెంట్లకు అతిథులు ప్రణాళికను దిశానిర్దేశం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాహూల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,జెడ్పిటిసిలు,ఎంపిపిలు,ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్ లు వివిధ స్థాయి తాజా,మాజీ ప్రజాప్రతినిధులు,బూత్ లెవెల్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, మల్లు రవి, సరిత తిరుపతయ్య

# మనం చేసిన సేవలు గుర్తుండిపోతాయి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 30 ప్రభాతవార్త :** ప్రతి ప్రభుత్వ అధికారికి పదవి విరమణ తప్పదని, కానీ అధికారులు తమ పదవి కాలంలో ప్రజలకు చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. నారాయణపేట జడ్పీ సీఈఓ శైలజ పదవి విరమణ కార్యక్రమం శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలో సింగారం చౌరస్తాలో గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల జిల్లా అదపు కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జడ్పీ సీఈఓ శైలజ ఆరు నెలల క్రితం ఇక్కడికి బదిలీపై వచ్చారని, నల్గొండ నుంచి నారాయణపేటకు వస్తుందా? లేదా అనే సంశయం నెలకొందని, కానీ ఆమె ఇక్కడికి వచ్చి ఈ ఆరు నెలలపాటు చిత్తశుద్ధితో పని చేశారని కితాబునిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో గ్రీవెన్స్ కమిటీలోనూ పారదర్శకంగా విధులు నిర్వహించారని తెలిపారు.ప్రస్తుతం ఆమె పదవి విమరణ పొందుతుంటే ఒక మంచి అధికారి విడిపోతున్నట్లు అనిపిస్తోం దన్నారు. శైలజ ఆమె భర్త ఇద్దరు ఈ వయసులోనూ చాలా ఆరో గ్యంగా ఉన్నారని చెప్పారు. విధి నిర్వహణలో ఆమె సహకారం మరవలేనిదని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న జడ్పీ సీఈఓ శైలజ మాట్లాడుతూ నల్గొండ లో విధులు నిర్వహించడం ఎంతో గర్వకారణమని, అక్కడి నుంచి ఇక్కడికి వచ్చి ఇక్కడే విరమణ పొందడం జీవితంలో మరచి పోలేనని తెలిపారు.ఏ అధికారి అయినా తెలియని విషయాన్ని అడిగి తెలుసుకోవాలని, చేసే ప్రతి పనిని ముందుగానే ప్లాన్ చేసు కోవాలని సూచించారు.సుదీర్ఘకాలంగా తాను ఎంపిడిఓగా నల్గొండ లోనే విధులు నిర్వహించానని,తొలిసారి 2014లో ఎన్నికలలో మహబూబ్‌నగర్‌లో పని చేశానని గుర్తుచేశారు. అధికారులు నెగి టివ్ ఆలోచనలను తీసి వేయాలన్నారు. తీసుకున్న జీతానికి న్యా యం చేయాలన్నారు. తాను కూడా విధి నిర్వహణలో అటుపోట్లు ఎదుర్కొన్నానని చెప్పారు. తన భర్త సహకరం మరువలేనిదని, ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందని, కానీ తన విజయంవెనుక తన భర్త ఉన్నాడని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం చేయడం గొప్ప అని ఉన్నతాధికారులు చెప్పిన పనిని ఆసక్తి, ఇష్టంతో చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలోఅధికారులు శ్రద్ధాసక్తులను కనబర్చాలని సూచించారు. నల్గొండ నుంచి నారాయణపేటకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆమెఅభిప్రాయపడ్డారు.కాగా విరమణ పొందుతున్న సీఈఓ శైలజ దంపతులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, జడ్పీ సీఈఓతో కలిసి పని చేసిన అనుభవాలను ఈసందర్భంగాగుర్తు చేస్తూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. జడ్పీ డిప్యూటి సీఈఓ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి అనిత, డిడబ్ల్యుఓ నరసింహ, జిల్లా బిసి సంక్షేమాధికారి కృష్ణమాచారి,మత్స్య సహకారసంఘం జిల్లా అధికారి టైటస్‌పాల్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. సౌభా గ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి, డిపిఆర్‌ఓ ఎంఎరషీద్, యాదగిరి ఇతరశాఖల అధికారులు,జడ్పీ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.



పదవి విరమణ పొందిన జడ్పీ సీఈఓ శైలజ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, హాజరైన అధికారులు

# పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలి

◆వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మార్చి 30 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసీ మీటింగ్ హాల్లో ఎన్నికల మాస్టర్ ట్రైనర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా చదివి,ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆయా అంశాలపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.ఎన్నికల విధుల్లో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా, జాగ్రత్తగా విధులు నిర్వహించేలా సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని సూచించారు.ఎన్నికల మార్గదర్శకాలను సిబ్బందికి శిక్షణలో సవిరంగా తెలియజేయాలని సూచించారు.పోలింగ్ అనంతరం ఫారంలను నింపడంపైనా చక్కటి శిక్షణ ఇవ్వాలని సూచించారు.శిక్షణ తరగతుల్లో సిబ్బందికి వచ్చే అనుమానాలను సైతం మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.నగేష్,మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

**ఇటిక్యాల,మార్చి 30 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని జాతీయ రహదారి జింకలపల్లి స్టేజీలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పంచాయతీరాజ్ డిఈ సలీం, అలంపూర్ ఎఎస్సై జయ రాములు ఆధ్వర్యంలో పలు కార్లను ఆపి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. అదే విధంగా ఎన్నికల నిబంధనలు అతిక్రమించి రాజకీయ పార్టీలు ఫ్లెక్సీలు, గోడ పోస్టర్లు, గోడలపై రాతలు వంటివి శనివారం మండల పరిదిలోని మునగాల, నక్కలపల్లి, కొత్త దేవరపల్లి, శివనంపల్లి పలు గ్రామల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు డిఇ సలీం, ఎఎస్సై జయరాములు బృందం పరిశీలించారు. అంతేకాక రాజకీయ పార్టీల గుర్తులకు ముసుగులు వేయకుండా ఉన్న వాటిని గుర్తించి వాటికి ముసుగులు వేసి కనపడకుండా ఉండేలా చూసుకోవాలని స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి డిఈ సలీం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధల ప్రకారం రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు నడుచుకోవాలని క్రమంగా అనుమతి లేకుండా ఒక వ్యక్తి రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకువెళ్లరాదని ఒకవేళ ఎక్కువ డబ్బులు ఉంటే వాటికి సంబంధించిన రశీదులు ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## వడ్డెరలకు కాంగ్రెస్‌లోనే సముచిత స్థానం



వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్, మార్చ్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అత్యంత వెనుకబడిన వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ పార్టీలోనే సముచిత స్థానం లభిస్తుందని వడ్డెర సంక్షేమ సంఘం ఆత్మకూరు మండల నాయకులు రాంబాబు గోవిందు తదితరులు వెల్లడించారు. ఈ మేరకు వారు శనివారం ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తులకు ఎంబీసీ చైర్మన్‌గా జైపాల్ ని నియమించడం పట్ల హర్షం ప్రకటించారు. అందులో భాగంగానే ఈ నెల 31న ఎంబీసీ చైర్మన్‌గా నియమితులైన జైపాల్ ని హైదరాబాదులో ప్రత్యేక సన్మాన కార్యక్రమం చేపట్టి అభినందించినట్లుగా వారు వెల్లడించారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా వడ్డెర కులస్తులకు ఇలాంటి ఉపాధి అవకాశాలు లేకపోవడంతో అక్కడ దుర్భర పరిస్థితిని ఎతుర్కొంటున్నామని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వడ్డెరలకు సముచితస్థానం కల్పించి ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంబీసీ చైర్మన్‌గా నియమితులైన జైపాల్‌ని సన్మానించే కరపత్రాన్నివారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోఆత్మకూరు మండల వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రూ.5709 ధర పలికిన ఆముదాలు

**దేవరకద్ర, మార్చి30 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు బుధవారం రైతులు 47 కింటాళ్ళ ఆముదాలను విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5709 ధర పలికింది. అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికింది. 385 కింటాళ్ల సోనా(ఆర్ఎన్ఆర్) ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2444 ధర పలికింది. అతి తక్కువగా రూ.2219 ధర పలికింది. అలాగే 17 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.1734 ధర పలికింది. అలాగే అతి తక్కువగా 1609 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## అమ్మవారి హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న చైర్మన్, అధికారులు

**దేవరకద్ర, మార్చి30 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు హుండీ ఆదాయం రూ.5లక్షల 62వేల 300ల ఆదాయం వచ్చింది. అమ్మవారి దేవస్థానంలో శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, దేవాదాయ ధర్మాధాయశాఖ ఇన్స్‌పెక్టర్ విణదరి, మోహన్‌రెడ్డి, సుధా, బాల్‌రాజ్, మల్లు రాజేందర్‌రెడ్డి, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సేవాసమితి సభ్యులు, దేవస్థానం సిబ్బంది, అర్చకులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ప్రశాంత్‌రెడ్డి



**దేవరకద్ర, మార్చి30 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో శుక్రవారం రాత్రి జరిగిన బీజేపి రాష్ట్ర నాయకుడు డోకూర్ యజ్ఞభూపాల్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో దేవరకద్ర నియోజకవర్గ బీజేపి ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంంగా ఆయన నూతన వధూవరులను ఆశిర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తకోటలో రన్ ఫర్ జీసస్



**కొత్తకోట మార్చి30 ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రంలోని ఎంబి. సీయోను సంఘం ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ అంటూ పట్టణ పుర వీధుల్లో తిరుగుతూ క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబి చర్చి పాస్టర్ రెవ. మెనో సైమన్, హెబ్రోన్ చర్చ్ పాస్టర్ బ్రదర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి రక్షణార్థమై తన మహిమ నంత విడచి సామాన్య మానవుడిగా ఏసుక్రీస్తు ఈ భూలోకంలో జన్మించి, పవిత్రంగా జీవించి, ప్రేమ, కరుణ, దయ, క్షమాగుణం లాంటి సుగుణాలను కలిగి జీవించాడని తెలిపారు. ఏ నేరము చేయని యేసుని శిలువకేసి కొరడాలతో కొట్టినా, హింసించిన, మరణమగున్నంతగా బాధించినను సిలువలో వేలాడుతూ వీరేమి చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించమని వేడుకుంటూ తన ప్రేమను చూపించి సర్వ మానవాళి రక్షణ కొరకై ప్రాణం పెట్టిన ప్రాణదాత ఏసుక్రీస్తు అని ఆయనను కొనియాడారు. కావున సమాజంలో మనమంతా కూడా ఒకరినొకరుక్షమిస్తూ ప్రేమిస్తూ జీవించాలని, ప్రపంచ శాంతి కొరకు, అందరి క్షేమం కోసం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు చంద్రశేఖర్, దయాకర్ రావు, నాగభూషణం శాస్త్రి, జాన్, చంద్ర బాబు, విజయ్, విలియమ్స్, పాల్, ఎంబి చర్చి చైర్మన్ ఆనంద్, భాస్కర్, ప్రియదర్శనం, జయరాజ్‌కృష్ణయ్య, ప్రభాకర్, జాన్, రత్నం, కృష్ణయ్య, రాజకీయనాయకులు పి ప్రశాంత్, బోయేజు, జెఎం. మీషేక్, జెడి. సుందర్ రాజ్, నిక్సన్, నవీన్ కుమార్, ఫోటోగ్రాఫర్ రమేష్, సంపత్, శ్రీనివాసులు, మేస్త్రి బాబు, యువకులు ఎన్. ప్రవీణ్, ఆదర్శ్, మోహన్, ఎన్ఎస్ భాస్కర్, మంద ప్రశాంత్, ఎన్ఎస్. ప్రవీణ్, నాగరాజు, ప్రసాద్, రాజు, కాళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటం గీసి అభిమానం చాటుకున్న విద్యార్థిని



**మక్తల్, మార్చి 30 ప్రభాతవార్త:** మక్తల్ నియోకవర్గంలోని అమరచింత మున్సిపాలిటీకి చెందిన నామాల రవి కుమార్తె నామాల ప్రవళిక ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై అభిమానంతో విద్యార్థిని ప్రవళిక పెన్సిల్‌తో ఎమ్మెల్యే చిత్రపటాన్ని అత్యద్భుతముగా చిత్రీకరించింది. తాను గీసిన ఈ చిత్రపటాన్ని ఎమ్మెల్యే వాటికి శ్రీహరికి విద్యార్థిని ప్రవళిక బహూకరించింది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రవళిక ప్రతిభను మెచ్చుకుంటూ ఎమ్మెల్యే అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన గట్టు తిమ్మప్ప



సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ చైర్మన్

**గద్వాల ప్రతినిధి మార్చి 30 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ సీనియర్ నేత తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ లిమిటెడ్ మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయన తో బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర యువజన నాయకుడు విజయ్, ఉమ్మడి జిల్లా పరిధిలోని వాల్మీకి సంగం నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. గత వారం రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డిని గట్టు తిమ్మప్పను అప్యాయంగా పలకరించారు. మామ ఎలా ఉన్నావు? ఆరోగ్యం ఎలా ఉంది అంటూ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం తానే స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి రావాలని తిమ్మప్పను ఆహ్వానించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో, మహబూబ్‌నగర్ ప్రత్యేకించి నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో వాల్మీకి బోయ సామాజిక వర్గంలో మంచి పట్టున్న తిమ్మప్ప సేవలను వచ్చే ఎంపీ ఎన్నికల్లో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలో భాగంగానే రేవంత్ రెడ్డిసన్నిహితుల ద్వారా తిమ్మప్పకు నేరుగాకాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఐతే పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గట్టు తిమ్మప్ప సీఎంను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్లమెంట్ ఎన్నికల నగారా మొగడంతో కాంగ్రెస్ కండువా కప్పుకొని, నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానాన్ని హస్తగతం చేసుకొనేందుకు సీఎం తిమ్మప్పతో బోయ వాల్మీకిలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినట్లు సమాచారం ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కూడా ఉన్నారు. గట్టు తిమ్మప్ప టిడిసి హయంలో 5 సంవత్సరాలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి చైరమన్ గా పనిచేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమం సమయంలో బీఆర్ఎస్ కూడా సుమారు 15 సంవత్సరాలు ఉండి రాష్ట్ర చైర్మన్ పదవిని రెండు పర్యాయాలు కొనసాగారు. తాజాగ చైర్మన్ పదవిలో ఉంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## నిబంధనల ప్రకారం ఉంటేనే లే అవుట్లు ఆమోదం

● అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



జిల్లా స్థాయి లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, మార్చి30, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి లేఅవుట్ కమిటీ సమావేశం జరిగింది. టిఎస్‌బిపాస్ ద్వారా మొత్తం 6 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది. అన్ని నిబంధనలకు లోబడి ఉన్న లేఅవుట్లను ఆమోదించి నిబంధనల అనుసారం లేనివాటిని కమిటీ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూతిరిగి పంపించారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం అంతరరోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యు ప్లాంటేషన్, ఓవర్ హెడ్‌ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, డ్రైన్, సెప్టిక్‌ట్యాంక్, మాస్టర్‌ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయోలేవో పరిశీలించి కమిటీ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఈపంచాయతీరాజ్ మల్లయ్య, రోడ్లు భవనాలుశాఖ ఈ దేశ్యనాయక్ ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్‌శాఖ నుండి వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి బి.వరప్రసాద్, కొత్తకోట తహశీల్దార్ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



అమరచింత ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

**అమరచింత మార్చి 30 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి, సి రాజు మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు నెల వేతనాలు చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామని గ్రామపంచాయతీ కార్మికులకు హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయలేదని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో సర్పంచ్‌ల పదవి కాలం ముగియడం వల్ల గ్రామాలలో గ్రామ కార్యదర్శుల ఆదిపత్యం కొనసాగుతుందని తక్షణమే గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ కార్మికుల బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్, పిఎఫ్, వైద్యం అందించాలని గ్రామపంచాయతీ కార్మికులకు చెత్త సేకరణలో వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కురుమన్న, మల్లేష్, కథలన, కురుమన్న, నరసింహ, మొగులన్న, శ్రీను, నాగన్న, అంజి తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నుంచి మినహాయించి పదోన్నతులు కల్పించాలి

● డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిక్క రామస్వామి



మాట్లాడుతున్న డిటిఎఫ్ నాయకులు

**ఉప్పునుంతల, మార్చి 30 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు టెట్‌ను మినహాయించి ప్రమోషన్లు కల్పించాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్క రామస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని డిటిఎఫ్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ 2010 కంటే ముందు నియామయం అయిన ప్రతి ఉపాధ్యాయుడికి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ విషయంలో కోర్టు వారికి టెట్ మినహాయింపు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. 2010కి ముందు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు లేవని డిఎస్సీ ఆధ్వర్యంలో ఉద్యోగ పరీక్షలు రాసి నియామకం పొందేవారని, అనంతరం పలువురు ఉపాధ్యాయులు తదుపరి ప్రమోషన్లు కూడా పొందినట్లు ఆయన వెల్లడించారు. నాడులేని టెట్ పరీక్షలు నేడు రాసి అర్హత సాధించాలనడం ఎంతవరకు సమంజసమని అన్నారు. గత ఏడేళ్లలో విద్యారంగం నిర్వీర్యం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ డిఎలను వెంటనే మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో డిటిఎఫ్‌మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, బి.ఎరత్నప్రసాద్, వెంకటయ్య, విజయ్, అజారుద్దిన్ పాల్గొన్నారు.

## నీటి వృథాను కాపాడండి

### కాలనీవాసుల విజ్ఞప్తి



భాగ్యనగర్ కాలనీలో వృథాగా పోతున్నటువంటి మిషన్ భగీరథ నీరు

**ఆత్మకూర్, మార్చ్ 30, ప్రభాతవార్త:** వేసవి సమీపిస్తున్న తరుణంలో ఓవైపు రాష్ట్ర వ్యాప్తంగా నీటి ఎద్దడి కొనసాగుతున్న నేపథ్యంలో మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మాత్రం మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నప్పటికీ అధికారులు నీటి వృధాను కాపాడడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భాగ్యనగర్ కాలనీ వాసులు వాపో తున్నారు. పట్టణం లోని భాగ్యనగర్ కాలనీలో గడచిన వారం రోజులుగా మిషన్ భగీరథ నీరు పైపులు లీకేజీ కావడం మూలంగా రోడ్డుపై వృధాగా పోతున్నప్పటికీ నీటి కాపాడకుండా అధికారులు చోద్యం చేస్తున్నారని కాలనీ వాసులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పట్టణంలోని వివిధ కాలనీలలో ఇప్పటికే నీటి ఎద్దడి నెలకొంటుందేమోనని ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్న నేప థ్యంలో మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వాడుకునే విధంగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటుగా రోడ్డుపై వృధాగా పోతున్న నీటిని నీటి సంరక్షణ చర్యలు తక్షణమే చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. గత వారం భాగ్యనగర్ కాలనీలో వృధాగా పోతున్న నీటిని సంరక్షిం చాలంటూ మున్సిపల్ కమిషనర్ను కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేక పోవడం విచారకమని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి నివారించేం దు కుగాను వృధాగాపోతున్నటువంటి నీటిని తక్షణమే కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## నీటి దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే

**మాగనూరు, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలోని మాగనూరు గ్రామానికి వేసవికాలంలో తాగడానికి నీళ్ల ఇబ్బంది చాలా ఉందని గత కొన్ని రోజుల కిందట మాగనూరు మండల కేంద్రానికి సబంధించిన ప్రజలు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని అడగగా అడిగిన వెంటనే మీకు నీళ్ల సమస్య రాకుండా మీ ఊర్లో బోర్లు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం మాగనూరు మండల కేంద్రంలో నేడు ఎమ్మెల్యే బోర్లు వేయించడం జరిగింది. అడిగిన వెంటనే మా ప్రాంత నీటి సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలు ఈ కార్యక్రమంలో మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, నరసింహారెడ్డి, కృష్ణయ్య, వి. శ్రీనివాసులు, గోవర్ధన్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు డి.ఆనంద్‌బాబు, బల్దాస్ వేణు, నరేష్, బి.మహేష్, టి. రాము, వేణుగౌడ్ మాగనూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత గొర్రె యజమానికి నష్టపరిహారం అందజేత



బాధితునికి నష్టపరిహారం అందజేస్తున్న ఎఫ్ఆర్ఓ వీరేశం, ఖాదర్‌పాష

**లింగాల, మార్చి 30 ప్రభాతవార్త:** గత డిసెంబర్ 31వ తేదీన అవుసలికుంట గ్రామ సమీపంలో గొర్రె మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో బాధితుడు నాగరాజుకు రూ.8 వేల నష్టపరిహారం కింద ఎఫ్ఆర్ఓ వీరేశం అందజేశారు. ఈసందర్భంగా ఎఫ్ఆర్ఓ వీరేశం మాట్లాడుతూ గత డిసెంబర్‌లో అవుసలికుంట గ్రామానికి చెందిన నాగరాజు గొర్రెల మందను తీసుకుని పెద్దగుట్టకు మేపడానికి తీసుకెళ్లాడు. గొర్రెల మందపై చిరుతపులిదాడి చేయగా అందులో ఒక గొర్రెను చంపేసింది. వెంటనే అటవిశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదికను అందజేశారు. స్పందించిన అటవిశాఖ అధికారులు శనివారం బాధిత నాగరాజుకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ఖాదర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## మాగనూరు లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న అరుణమ్మ

**మాగనూరు, మార్చి30 ప్రభాతవార్త:** లక్ష్మి నరసింహస్వామిని మహబూబ్‌నగర్ పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి డికె అరున దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించేలా ఆశీస్సులు అందించాలని వేడుకున్నారు. అంతకు ముందు అరుణమ్మను సాదరంగా స్వాగతించిన అర్చకులు దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం లక్ష్మి నరసింహస్వామి దర్శనం తర్వాత ఆలయ పరిసరాల్లో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొన్న అరుణమ్మ నవ దంపతులకు ఆశీస్సులు అందజేశారు.



## సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి



సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన మాజీ మంత్రివర్యులు

**కల్వకుర్తి, మార్చి 30 ప్రభాతవార్త:** మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌అభ్యర్థి మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలతో కలిసి మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ శనివారం హైద రాబాద్‌కు చేరుకొని సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కల్వకుర్తి ప్రాంతాభివృద్ధికై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మీ అనుభవం పార్టీకి ఎంతో అవసరమని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి మల్లురవి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.

## మున్సిపాలిటి పెండింగ్ బకాయిలు సకాలంలో చెల్లించాలి

### -మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్



పెండింగ్ బకాయిలు వసూలు చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తిటౌన్, మార్చి 30 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించి కల్వకుర్తి మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలో శనివారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ ఆధ్వర్యంలో మున్సిపాలిటిలో బకాయిలు ఉన్న ఆస్తి పన్నును వసూలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆస్తి పన్ను జరిమానాపై రాయితీ 90శాతంను వినియోగించుకొని బకాయిలు ఉన్న ఆస్తి పన్నును వెంటనే చెల్లించాలని, పట్టణంలో బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి ఆస్తి పన్నులు వసూలు చేస్తున్నారు. జరిమానా రాయితీ నేటితో ముగుస్తుందని, ఇట్టి అవకాశాన్ని మున్సిపల్ పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్‌రాజకుమారి, ఆర్ఐ చంద్రయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, మార్చి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కుమారలాలయ్య మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు పుట్టయాదయ్య, గుద్దటి కిష్టాలు, చంద్రయ్య, శ్రీను, చంద్రశేఖర్, కృష్ణ, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త :** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొమ్మూరు వాగునుండి కొమ్మూరు గ్రామానికి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేసినట్లు మద్దూరు ఎస్సై రామ్‌లాల్ తెలిపారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ నగదు



నగదుతో పట్టుబడ్డ వ్యక్తి

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణబ్రిడ్జి చెక్‌పోస్టు వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాల (ఐటిబిపి) తనిఖీల్లో కర్ణాటక నుండి వస్తున్న ఎండి జహీరుద్దిన్ రాయిచూర్ టౌన్‌కు చెందిన వ్యక్తి కారులో లక్ష యాభైవేల రూపాయలు ఉన్నందున వాటికి సరైన పత్రాలు లేనందున డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బులను గ్రివియస్ కమిటికి పంపడం జరుగుతుందని కృష్ణ ఎస్సై ఎండి నవీద్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరైనా 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన రశీదులను కలిగి ఉండాలని లేని ఎడల ఆ డబ్బును గ్రివియస్ కమిటికి పంపించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ వినతిపత్రం అందజేత

**ఆత్మకూర్, మార్చ్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి వర్కర్లకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఆత్మకూర్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,679 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నటువంటి గ్రామ పంచాయతీ కార్మికులకు ఏడు ఎనిమిది నెలలు దాటినప్పటికీ వేతనాలు చెల్లించకపోవడంమూలంగా పరిస్థితులను ఎదుర్కొంటున్నారని. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మేజర్ పంచాయతీలో పనిచేసే కార్మికులకు మాత్రం వేతనాలుఅందజేస్తూ చిన్నగ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం ఎంతవరకు ఉత్సవం చేస్తామని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన చెల్లించిన విధంగానే గ్రామ పంచాయతీ వర్కర్లకు కూడా ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలనిపంచాయతీ కార్మికుల మూలంగానే రాష్ట్రవ్యాప్తంగా ఆ గ్రామాలు పరిశుభ్రత పాటిస్తున్న విషయాన్ని ప్రభుత్వం అధికారులు గుర్తించాలని. ఆయన విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోగా పెండింగ్ వేతనాలు చెల్లించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్ల ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాజు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మోదీ నాయకత్వాన్ని బలపరుద్దాం

**●అలంపూర్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా**

**●బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్**

**అలంపూర్ మార్చి 30 ప్రభాతవార్త:** దేశాభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మరోసారి బలపర్చి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పట్టం కట్టాలని నాగర్‌కర్నూల్ పార్ల మెంటు ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు. గద్వాల జిల్లా శాంతినగర్‌లోని భవాని ఫంక్షన్ హాల్‌లో అలంపూర్ తాలూక కన్వీనర్ తిరు మల్‌రెడ్డి అధ్యక్షతన బిజెపి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ రాములు , జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారితో కలిసి హజరయ్యారు. అనం తరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ మరోసారి ప్రధాన మంత్రి కావాలని ఉద్దేశంతో అలంపూర్ ప్రజానీకం లక్ష ఓట్లు బిజెపికి వేసి నాగర్‌కర్నూల్ పార్లమెంటులో భారీ మెజార్టీతో గెలు



భరత్ ప్రసాద్‌ను శాలువాతో సన్మానిస్తున్న మహిళ నాయకురాలు



సమావేశంలో మాట్లాడుతున్న భరత్ ప్రసాద్, ఎంపీ రాములు

పొంది మోదీకి గిఫ్టుగా ఇద్దామని పిలుపునిచ్చారు. మరొకసారి బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రంలో స్థాపించడానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచిం చారు. అనంతరం ఎంపీ రాములు మాట్లాడుతూ అలంపూర్ రూపురేఖలు మారాలన్న, అమ్మవారి దేవాలయ అభివృద్ధి, రోడ్డు, రైలు మార్గాల నిర్మాణం, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చడం వంటి తదితర అంశాలు కేవలం కేంద్ర ప్రభుత్వం సహకరిస్తేనే జరుగుతాయని కాబట్టి మోదీని గెలి పించి అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. భారతదేశంలో అంత ర్భాగంగా ఉన్న జమ్ముకాశ్మీర్ కి 370 ఆర్టికల్ ని రద్దు చేయడంతో అక్కడ పెట్టుబడులు పెరిగాయన్నారు. త్రిపుల్ తలాక్ బిల్లును తీసుకొచ్చి ముస్లిం మహిళల పట్ల ఉన్న దూరచారాన్ని మోదీ తొలగించారని అవగాహన ఉంటుందని బయట వ్యక్తికి పరోక్షంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి కి ఇక్కడి సమస్యల పట్ల ఏ మాత్రం అవగాహన ఉండదని అందుకే మన ప్రాంతానికి సంబంధించిన వ్యక్తి భరత్ ప్రసాద్ కి ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించి ప్రాంత అభివృద్ధి తోడ్పాలని కార్యకర్తలకు సూచించారు. పార్లమెంటులో సమస్యలపై ప్రస్తావించి ప్రసాద్ స్కీం పథకం కింద జోగులాంబ అమ్మవారి ఆలయాల అభివృద్ధికి రూ. 100 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని ఇప్పటికే రూ.35 కోట్ల పనులు పూర్తి చేయడం కూడా జరిగిందన్నారు. మిగతా పనులు పూర్తి కావాలంటే అది బీజేపితోనే సాధ్యమని కాబట్టి ప్రజ లు భరత్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఎంపీగా గెలిచిన తర్వాత చేనేత కార్మికుల సమస్యల గురించి పార్లమెంటులో మోదీతో చర్చించి వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే ప్రజలు వారి ఓటు దుర్వినియోగపరిచినట్టే అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బిజెపికి ఓటు వేయాలని అప్పుడే విలువన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రామ చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అధికార ప్రతినిధి రాజగోపాల్, గువ్వల శ్రీనివాస్, మహిళ నాయకురాలు స్వప్న, వేణుగోపాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు నరసింహ, మురళీ కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

## సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, మార్చి30, ప్రభాతవార్త:** హైదరాబాద్ పంజాగుట్ట భాగ్యనగరం నిమ్స్ ఆస్పత్రిలో ఊపిరితిత్తుల సమస్యతో చికిత్స పొందు తున్న సీపీఎం నాయకుడు, వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బర్ ను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భయపడాల్సిన అవసరం లేదని, తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చికిత్స పొందుతున్న బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, బాధితుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## 44వ రోజు కొనసాగుతున్న దీక్ష

**రేవల్లి, మార్చ్30, ప్రభాతవార్త :** రేవల్లి మండల పరిధిలోని బందరావిపాకుల గ్రామం శ్రీ ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బందరాయిపాకుల, కొంకలపల్లి 2015లో ముంపునకు గురయింది. కొందరికి పునరావాసం డబ్బులు రాలే దు. ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు. 44 రోజు ల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధి కారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 44 రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు. దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. మంది నెలల గడుస్తున్నా మాకు పునరావాసం డబ్బులు మరియు కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందంచే వరకు దీక్ష విర మించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు. ఒక టోకెన్ నెంబర్ఇచ్చారు. కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును ఖాతాలో జమచేయలేదని అన్నారు. అధికారులు ఈ సమస్యను పరిష్క రించాలని వేడుకుంటున్నాడు.

## అధిష్టానం నాగర్‌కర్నూల్ బీఎస్పి టికెట్ ఇస్తే పోటీ చేస్తా : పరమాల కృష్ణ

**గద్వాల ప్రతినిధి మార్చి30 ప్రభాతవార్త:** అధిష్టానం నాగర్‌కర్నూల్ పార్లమె ంటు నియోజకవర్గం నుండి టికెట్ ఇస్తే నేను బీఎస్పీ పార్టీ నుండి పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నానని గద్వాల తాలూకాకు చెందిన పరమాల కృష్ణ తెలిపారు. తాను టికెట్‌ను ఆశిస్తున్నట్లు పరమాల కృష్ణ తెలిపారు. తాను టికెట్‌ను ఆశిస్తున్నట్లు పరమాల కృష్ణ శనివారం తెలిపారు. బహుజన సమా జ్‌పార్టీలో 1994 నుంచి నేను క్రియాశీల కార్యకర్తగా, నాయకునిగా కొనసాగు తున్నానని ఆయన తెలిపారు. 1994 లో గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీఎస్పీ తరపునపోటీ చేశామని, అదే విధంగా 1996 లో నాగర్ కర్నూల్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గం నుండి బీఎస్పీ పార్టీ నుండి ఎంపీగా పోటీ చేయడం జరిగిందన్నారు. 1999 లో 2004 లో ,2009లో, 2014 లో కూడా గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేయడం జరిగిం దన్నారు. తాజాగా 2024 లో జరగనున్న సాధారణ పార్లమెంటు ఎన్నిక లలో బీఎస్పీ పార్టీ నుండి పోటీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పరమాల కృష్ణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. అధిష్టానం టికెట్ ఇస్తే నేను పోటీ చేస్తాను అన్నారు. అధిష్టానం టికెట్ ఇస్తే నేను పోటీ చేస్తాను అన్నారు. ఈ నెల 29న నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీఎస్పి అభ్యర్థి సమీక్షా సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో నేను పాల్గొన్నానని పరమాల కృష్ణ అన్నారు.

## సేవ కార్యక్రమాలకై ప్రశంస పత్రం అందజేత

**కొత్తకోట మార్చి 30 ప్రభాతవార్త:** హైదరాబాద్ నాంపల్లిలో శనివారం జరిగి న పర్యావరణ పరిరక్షణ జాతీయ వర్క్ షాప్‌లో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వా హకులు జే.సతీష్ రాజు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ కన్వీనర్ విజయబాబు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నాగేశ్వరరావు, ప్రసన్న కుమార్‌లు పాల్గొని ప్లాస్టిక్ నిషేధంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర గురించి వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల నుండి సుమారు 80 స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయని సతీష్ తెలి పారు. పర్యావరణ ఎన్జీవోస్ నెట్‌వర్క్ సహకారంతో త్వరలో కొత్తకోట పుర పాలక అధికారులతో కలిసి ప్రతి ఇంటికి క్లాత్ బ్యాగులను ఉచితంగా అంది ంచనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్లాస్టిక్ కవర్ల వాడకం పట్ల వాటి వల్ల సంభవించే అనర్థాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిం చనున్నట్లు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన స్వచ్ఛంద సంస్థ యజమానులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

## నేడు మూడు గంటల పాటు విద్యుత్ అంతరాయం

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలోని కోటకొండ, కొల్లంపల్లి, చిన్నజట్రం 33/ 11 కెవి లైన్ వెంబడి ఉన్న చెట్ల కొమ్మలు తీగల కు అడ్డుగా ఉన్న వాటిని తొలగించేందుకు చిన్నజట్రం, కొల్లంపల్లి ఉప విద్యుత్ కేంద్రాల్లో ఆదివారం ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ సాయి నాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నజట్రం, లక్ష్మీపూర్, అంత్వార్, అయ్యవార్‌పల్లి, నల్లగుట్టతండా, వందర్‌గుట్టతండా, పల్లిగుడ్డు తండా, కొల్లంపల్లి, లింగంపల్లి, లింగంపల్లి తండా గ్రామాల రైతులు, వ్యాపారులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు. అలాగే కోటకొండ 33/ 11 కెవి పరిధిలోని బండగొండ, అభంగాపూర్, బొమ్మన్‌పాడు, తిర్మలా పూర్, కోరుకొండ, మేక హనుమాన్‌తండా, ఊటకుంట తండా, నెమళ్లపల్లి తదితర గ్రామాలకు మధ్యాహ్నం 2 గం.లనుడి మూడున్నర గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఈ గ్రామాల ప్రజలు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## చిన్న ముదునూరులో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శీతాకాల శిబిరం

**తెల్కపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :** ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శీతాకాల శిబిరం చిన్న ముద్దునూరులో శనివారం ప్రారంభోత్సవ సమావేశానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్, డిపిఓ, పి కృష్ణ, ఎంపిఓ వెంకట్ స్కూల్ హెచ్ఎం వెంకట్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ పరమేశ్వర్‌రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యా ర్థులు సమాజంలో అన్ని అంశాలలో చురుకుగా పాల్గొనాలని, రాబోయే ఎన్ని కలలో ఓటరుశాతం పెంచేట్లుగా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిరోధించాలని సేంద్రియ వ్యవసాయం గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. అవోపా ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు డా. కోదండరాముడు ప్లేట్స్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం స్కూల్ ఉపాధ్యాయ బృం పాల్గొని వాలంటీర్స్‌కు పలు సూచనలు చేశారు.

## భూత్పూర్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్

**-ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు**

**భూత్పూర్, మార్చి 30, ప్రభాతవార్త:** భూత్పూర్‌లో కంచుకోటలా ఉంటూ వస్తున్న బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధు సూధన్‌రెడ్డి(జీఎంఆర్) సమక్షంలో శనివారం రాత్రి భూత్పూర్‌లో బీఆర్ఎస్‌కు చెందిన ప్రముఖ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఎమ్మెల్యే జీఎంఆర్ వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోరింగ్ నర్సిం హులు, ఎస్సీ నాయకుడు గద్దం మునిస్వామి, బీఆర్ఎస్ యువజన నాయ కులు బజార్ పరుశురాంతో పాటు వంద మంది ఎస్సీ, బీసీ వార్గాల నాయ కులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేత గద్దం ఎల్లప్ప కూడా ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గోప్లాపూర్, పెద్దతండాలకు చెందిన దాదాపు 50మంది, పోతుల మడుగుకు చెందిన 80మంది, వెల్కిచర్లకు చెందిన దాదాపు 60మంది, కొత్తమొల్లగరకు చెందిన మాజీ సర్పంచి కృష్ణారెడ్డితో పాటు మరో యాభై మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరితో పాటు పలుగ్రామాలకు చెందిన ఎస్సీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్‌తో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, తమన్నగౌడ్, దెందు లక్ష్మికాంత్‌రెడ్డి, హరియా నాయక్, లాలు నాయక్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాల వల్ల ఇతర పార్టీలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయ కులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు.

## ముగిసిన పది పరీక్షలు

**చిన్నచింతకుంట, మార్చి 30 ప్రభాతవార్త:** ఈనెల 18నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. చిన్నచింతకుంట పరీక్ష కేంద్రంలో 281 మంది విద్యార్థులు, వడ్డెమాన్ పరీక్ష కేంద్రంలో 200ల మందికిగాను 195 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి, పది పరీక్షలు రాసిన విద్యార్థులు ఉన్నత విద్యకై సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులతో పాటు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వెళ్లి చదువుకోవాలి. ఎన్నో ఏళ్లుగా మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ప్రతిసారి డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం జూనియర్ కళా శాల ఏర్పాటు అదిగో ఇదిగో అంటూ ఊరిస్తున్నారు. మధ్య తరగతి కుటుం బానికి చెందిన విద్యార్థులు ఇంటర్ విద్య చదువుకోవాలని ఆసక్తి ఉన్న స్థాని కంగా జూనియర్ కళాశాల లేకపోవడంతో ఇంటర్ విద్యకు విద్యార్థులు దూర మవుతున్నారు. ఇటు 12 కి.మీ. దూరంలో ఆత్మకూరు, అటు 45 కి.మీ. దూరంలో మహబూబ్‌నగర్‌లకు ఇంటర్ విద్యకై వెళ్లాలి. కానీ మధ్య తరగతికి చెందిన విద్యార్థినీ విద్యార్థులను అంతదూరం పంపించేందుకు తల్లి దండ్రులు ఆసక్తి చూపకపోవడంతో 10తరగతి వరకే చదువు మానే స్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి స్థానిక విద్యార్థినీ విద్యార్థుల ఇంటర్ విద్యను అందిం చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కేసులను సత్వరమే పరిష్కరించాలి : డీఎస్పీ



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

**చిన్నచింతకుంట, మార్చి 30 ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే కేసులను సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో ఉన్న పోలీస్ కేసుల వివరాలను ఎస్సై ఆర్. శేఖర్ అడిగ తెలుసు కున్నారు. రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది సాదక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా ఏర్పా టు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలును పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

## అందరూ సోదరభావంతో కలిసి ఉండాలి



**ఇటిక్యాల, మార్చి30 ప్రభాతవార్త :** గ్రామాలలో కులమతాలకతీతంగా కలిసి మెలిసి ఉండాలని ఆర్ఐ భీమ్‌సేన్‌రావు గ్రామ ప్రజలకు వివరించారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఇటిక్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ మండల డీలర్ల సంఘం అధ్యక్షులు యుగంధర్‌రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ భీమ్‌సేన్‌రావు గ్రామస్తులతో మాట్లా డుతూ కులమతాలకు తావు ఇవ్వరాదని అందరు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలని అంటరానితనం పాటించరాదని దళితుల పట్ల వివక్ష చూపరాదని గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ఉంటేనే అభివృద్ధి జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అంగన్‌వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి అభ్యర్థి భరత్ సమక్షంలో 100 మంది యువకులు బిజెపిలో చేరిక

**ఇటిక్యాల, మార్చి 30 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశం శాంతినగర్‌లోని భవాని ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపి రాములు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి భరత్‌ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఇటిక్యాల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీష్‌రెడ్డిఆధ్వర్యంలో వీరాపురం, వేముల, షాబాద్, ధర్మవరం గ్రామా లకు చెందిన 100 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి బిజెపి పార్టీలో చేరగా వారికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థి భరత ప్రసాద్, జిల్లా పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన యువతకు వచ్చే లోక్‌సభ ఎన్ని కల్లో బిజెపి గెలుపుకోసం పని చేయాలని యువతను బిజెపి ఎంపి అభ్యర్థి భరత్‌ప్రసాద్ కోరారు.



పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి అభ్యర్థి భరత్ ప్రసాద్

# హెచ్ఐవిపై అవగాహన ఉండాలి

**రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మాజీ డిప్యూటీ డైరెక్టర్ నరసింహస్వామి**

**డా.బిఆర్ కళాశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు**

**కంటతడి పెట్టించిన బాధితురాలి ప్రసంగం**



మాట్లాడుతున్న నరసింహస్వామి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి30 ప్రభాతవార్త:** ఎయిడ్స్ మహమ్మా రిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ముఖ్యంగా యువత చెడుదా రులకు వ్యసనాలకు బానిస కావద్దని వక్తలు పేర్కొన్నారు. జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పాలమూరు విశ్వవిద్యా లయం సామాజిక సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పైఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మాజీ డిప్యూటీ డైరెక్టర్ నరసింహస్వామి హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ డా. అప్పియ చిన్నమ్మ అధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత ఎయిడ్స్‌పై అవగాహన పొంది జాగ్రత్తగా మసలుకోవాలని సూచించారు. ముఖ్యవక్త మాట్లాడుతూ హెచ్ఐవి అనేది మనుషులకు వచ్చే వ్యాధి అనుకోకుండా మనకు వచ్చే వ్యాధి అని గ్రహించి జాగ్రత్త గా ఉండాలన్నారు. భారతదేశంలో మొట్టమొదటి ఎయిడ్స్ కేసు 19 86లో గుర్తించారని అప్పటినుంచి అనేక మంది వ్యాధి బారిన పడు తున్నారన్నారు. మొదట ప్రతివ్యక్తి ఎయిడ్స్ గురించి తెలుసుకుని, తనను తాను, తన కుటుంబాన్ని, తన స్నేహితులను కాపాడితే అప్పుడు సమాజం ఎయిడ్స్‌రహితంగా అయ్యేఅవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో 3.7 కోట్ల మంది ఎయిడ్స్ బారిన పడ్డారన్నారు. భార తదేశంలో 23 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఇందులో ఎక్కువ శాతం 15నుండి 29సంవత్సరాల వయసు వారే ఉండటం గమనార్హం అన్నారు. అయితే హెచ్ఐవి బారిన పడిన వారందరూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు కాదని హెచ్ఐవి వల్ల అనేక వ్యాధులు వస్తాయని అప్పుడు ఎయిడ్స్‌వ్యాధి అనాలన్నారు. హెచ్ఐవి వైరస్ మనలోని తెల్లరక్త కణాల్లోనిసిడి4 అనే కణాలపై దాడిచేసి వ్యాధిని కలుగజేస్తాయన్నారు. వైరస్‌ల సంఖ్య 1000 ఉండి 1500 నమోదు అయినప్పుడే హెచ్ఐవి పాజిటివ్ అని నిర్ధారిస్తారన్నారు. హెచ్ఐవి వైరస్ సోకినా సుమారు 8 సంవత్సరాల తరువాతేఅది ఎయిడ్స్‌గామారుతుందన్నారు. హెచ్ఐ వి వైరస్ రక్తం, వీర్యం, యోనిస్రావాలు, తల్లిపాలు, గర్భములోని ఉమ్మనీరులో ఎక్కువగా ఉంటుందని వాటిద్వారానే వాపిస్తుందని అన్నారు. ఉమ్మి, చెమట, మూత్రం, మలం వీటిద్వారా వ్యాపించింద న్నారు. కలుషిత సిరంజీలు, కలుషిత రక్తం ఇప్పుడు ఎవరు వాడటం లేదని తద్వారా ఎయిడ్స్ వ్యాప్తి తగ్గిందని, కేవలం రక్షణలేని సెక్స్, వ్యాధి సోకిన వ్యక్తులతో సెక్స్, స్వలింగ సంపర్కం వల్లనే ఎక్కువగా వస్తుందన్నారు. ఇటీవల ఎక్కువ మాదక ద్రవ్యాలు సిరంజీ ద్వారా వాడటం వల్ల వ్యాపించడం జరుగుతుందని కాబట్టి యువత మాదక ద్రవ్యాలు వాడరాదని హితవు పలికారు. విద్యార్థి దశలో ఇటువంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అతి థిగా పుట్టుకతో హెచ్ఐవి సోకిన భవాని తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లను వివరించి కంటతడి పెట్టించారు. హెచ్ఐవి సోకిన వ్యక్తులు కృంగిపోయి ఆత్మహత్యకు వెళ్తారని, జీవితం చాలా అద్భుతమైనదని దాన్ని అర్థాంతరంగా ముగించరాదని తెలిపారు. హెచ్ఐవి సోకినా తను 25 సంవత్సరాలుగా మందులు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగానే ఉన్నానని తెలిపారు. అన్నిటికంటే మనోధైర్యం చాలా ముఖ్య మన్నారు. కార్యక్రమానికి వందన సమర్పణ డా. రమాదేవి సమర్పిం చారు. కార్యక్రమంలో నిర్వాహకులుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికా రులు డా. సదాశివయ్య, సుభాషిణి, డా. రమావేవి, డా. నందకిశోర్ వ్యవహరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు భార్గవిలత, అనిత, జగన్, బాలరాజు, విఠల్, 200ల మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. పాల్గొన్న వీరందరికి సర్టిఫికెట్ అందించారు.



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులో ప్రొఫెసర్లు, అధ్యాపకులు

# పోలీసు, కోర్టు డ్యూటీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

**జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆదేశాను సారము శనివారం నాడు వర్టికల్ ట్రైనింగ్ లో భాగంగా శని వారం కోర్టు డ్యూటీ వర్టికల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగినది. ఈ సమావేశంలో, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ వత్ మాట్లాడుతూ పోలీసులు, కోర్టు డ్యూటీ అధికారులు సమన్వ యంతో పని చేసి నేరస్థులకు తప్పక శిక్ష పడేలా చూడాలని అడిషనల్ ఎస్పీ అన్నారు. నేరస్థులకు శిక్ష ఖరారు శాతం పెరగాలని సూచించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో కోర్టు డ్యూటీ నిర్వహించే కానిస్టేబుళ్లు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లతో అడిషనల్ ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు వారెంట్స్, సమన్స్, ఎంసీలు, వర్టికల్ గురించి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కోర్టు కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్‌బీడబ్ల్యూలు క్రమం తప్పకుండా అమలుచేస్తూ నేర స్థులకు శిక్షపడేలా చేయాలని సూచించారు. ఇటీవల నేరస్థులకు కోర్టు లలో శిక్షల ఖరారు శాతం పెరిగిందని. ఇందుకు కృషిచేస్తున్న పీపీలు, ఎపీపీలను అడిషనల్ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిందితులపై



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్

స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదైనప్పటినుంచి కేసు పూర్తయ్యే వరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన ఆధారాలు, సాక్షా లు సేకరించి సాక్షుల వాంగ్మూలాలు కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్టికల్స్ ఇంచార్జ్ డీఎస్పీ కృష్ణ కిషోర్, వనపర్తి టౌన్ ఎస్సై జయన్న, మదనాపురం ఎస్సై కోర్టు మానిటరింగ్ ఏఎస్ఐ భాషా, లైజనింగ్ అధికారులు, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి, మార్చి30, ప్రభాతవార్త :** వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు రాకుండా చూసేందుకు గ్రామాల్లో ఉన్న సమస్యల పై శని వారం మధ్యాహ్నం ఎన్.ఐ.సి.హాల్ నుండి మండల అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ ఎ.ఈ లు పంచాయతీ సెక్రటరీల తో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. చేతి పంపులు మరమ్మతులు చేయించాలని, బోర్లు సైతం పంప్ సెట్లు ఏమైనా మరమ్మతులు చేయించాల్సి ఉంటే వెంటనే చేయించాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ నల్లాలు ఎక్కడైనా లేకుండా వెంటనే బిగించాలని, ఇళ్లలో నల్లాలు లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీ లను ఆదేశిం చారు. ప్రతి ఇంటికి సమానంగా నీరు అదేవిధంగా చూడాలని మిషన్ భగీరథ నీటి సమస్య ఉంటే చేతి పంపులు బోర్ల ద్వారా తాగు నీరు అందించే విధంగా చూడాలని ఆదేశించారు. తాగు నీటి సమస్యలు ఉంటే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఈ.ఈ మేఘా రెడ్డి, జడ్పి అడిషనల్ సి.ఈ.ఓ రామ మహే శ్వర రావు, ఎడిషన్ డి.ఆర్.డి.ఓ నాగేంద్ర, డి.ఎల్.పి.ఓ రఘునాథ్ రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, పంచాయతీ సెక్రటరీ లు, మిషన్ భగీరథ ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం



ప్రజలచేత ప్రతిజ్ఞ చేయిస్తున్న చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు

**శ్రీరంగాపురం మార్చి30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శనివారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ వనపర్తి జిల్లా విభాగం వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు జె.అశోక్ కుమార్ మాట్లాడుతూ 18 సంవ త్సరాల వయస్సు కంటే తక్కువగా ఉన్న బాలబాలికలందరూ బాలలే అని వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి న్యాయ చట్టం 2015 ప్రకారం పిల్లలని అక్రమంగా పెంచుకోడం నేరం అందుకు 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా ఒక లక్ష రూపాయల జరిమానా, లేదా రెండూ కలిపి విదించబడుతున్నాయన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాలు దాటాకుండా అమ్మాయికి 21 సంవత్సరాలు దాటకుండా అబ్బాయికి పెళ్లిళ్లు చేయడము చట్టరీత్యా నేరము. తక్కువ వయసున్న అమ్మాయిలని ప్రేమ పేరుతో వేధించడం వల్ల అబ్బాయిల మీద ఫోక్స్ కేసు నమోదు అయ్యే అవకాశం ఉంది కాబట్టి తల్లిదండ్రులు వారి వారి పిల్లలను ముఖ్యంగా అబ్బాయిలని జాగ్రత్తగా పెంచాల్సిన అవసరం ఉంది. పిల్లలు కచ్చితంగా బడిలో వుండాలని ఉన్నత చదువులు చదువుకునే లాగా ప్రోత్సహించలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిస్ సోషల్ వర్కర్ నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు సాయి ఈశ్వరి, బాల బాలికల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**లింగాల, మార్చి 30 ప్రభాతవార్త:** ఈనెల 17 నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 109 మంది విద్యార్థులు, అంబట్‌పల్లి 40 మంది విద్యార్థులు, కస్తూర్బా గాంధి విద్యాలయం 39 విద్యార్థులు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 79 మంది విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల 12 మంది విద్యార్థులు, మొత్తం విద్యార్థినీ విద్యార్థులు 279 మంది పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ రాంసింగ్, నరేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 111 మంది విద్యార్థినీ, విద్యార్థులు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 168 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో ఎవరు కూడా గైర్హాజరు కాకుండా పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ అమలు చేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై జగన్ మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై విరుచుకుపడ్డ బిజెపి నేత తల్లోజు ఆచారి

**అలంపూర్ మార్చి 30 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ముందు కేసీఆర్‌ను గద్దె దింపాలని ప్రగల్భాలు పలికి నేడు ఆయన కాళ్ల దగ్గరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోయిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ విడినోళ్ల పిల్లులని ఆ పార్టీలో చేరిన నేను పులినని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడని ఆర్ఎస్పీ పై జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఎస్పీ పార్టీని బొంద పెట్టి దొరల గాడిలా దగ్గర కేసీఆర్ కాళ్ల దగ్గర బిచ్చం అడుకుంటున్నావ్ అని మండిపడ్డారు. కాన్సిరాం, మాయావతి పేదలకోసం పార్టీ పెడితే ఇవాళఅధికారం కోసం కేసీఆర్ కాళ్లకు మడుగులు ఒత్తుతున్నాడు. ఆర్ఎస్పీ అని విరుచుకుపడ్డారు. పదవి మీద ఎంత వ్యామోహం ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చదని తెలిపారు. ఆర్నెల్లకు ఓ పార్టీ మారుతుందని స్వేరో విడిచి పెట్టిండు. బీఎస్పి విడిచి పెట్టిండు పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ను విడిచి పెడతానని జ్యోస్యం చెప్పారు. పూటకో మాట గంటకో మాట దినానికో పార్టీ మారే వాళ్ల ప్రజలకు దేశానికి, రాష్ట్రానికి మేలు చేయలేరని సంగతి గుర్తు పెట్టుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని విడిచి కోతులు దూకినట్లు దూకి వేరే పార్టీలోకి వెళ్తుంటే ఆ వీడుతున్న పార్టీలోకి ఈయన దూకిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఏ తన కూతురిని కాపాడుకోలేక ఇంట్లో ఏడుస్తుంటే కేటీఆర్ ఓ దిక్కు హరీష్‌రావు ఒదిక్కు ఏడ్చుకుంటువాళ్లు ఉంటే ఈ ఆర్ఎస్‌పి తుడవడానికి పోయిందని అన్నారు. ఇది వాళ్ల దుస్థితి అన్నారు. ఇకపోతే కల్లబొల్లి మాటలు మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానం గెలిచి మోదీకి గిప్టుగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు.

## వెంకటంపల్లిలో బొడ్రాయి పండుగ ఉత్సవాలు

**ఖిల్లా ఘణపురం, మార్చ్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో 30వ తేదీ రోజున కొత్తగా బొడ్రాళ్ళను ప్రతిష్టాపన చేశామని వరుసగా రెండవ సంవత్సరం ఉత్సవాలను ఏర్పాటు చేసినట్లు మాజీ సర్పంచ్ అరుణ సురేందర్ తెలిపారు. శనివారం వేద పండితుల ఆధ్వర్యంలో హెూమాలు ఏర్పాటు చేశామని సాయంత్రం బొడ్రాళ్ళకు ప్రతి ఇంటి నుంచి బోనాలు వెళ్ళామని వారు తెలిపారు. గ్రామపెద్దలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల కనీస వేతనాలు చెల్లించాలి

**బిజినేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి 25 వేల కనీస వేతనం చెల్లించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది యూనియన్ జిల్లా కార్యదర్శి మండడి అమరేందర్ కోరారు. పాలెం గ్రామ మేజర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ భాష, పంచాయతీ కార్య నిర్వహణ అధికారి చిన్న బీరయ్యలు వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. అమరేందర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అంజనాపురం గ్రామ పంచాయి కార్మికుడైన బుఖ్య ప్రసాద్‌ను ఒత్తిళ్లకు గురిచేసి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైనటువంటి పంచాయతీ కార్యదర్శి సురేష్ వెంటనే క్షమాపణ చెప్పి విధులకు తీసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సిబ్బందికి సోదరభావంతో వెలుగుతున్న ఈ తరుణంలో ఇలాంటి అఘాయిత్యానికి గురిచేసినటువంటి సురేష్‌పైన తగిన చర్యతీసుకోవాలనిక్షమాపణచెప్పించాలని చేశారు. ఎండా కాలం దృష్ట్యా గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి నిత్యావసర వస్తువులు సమకూర్చాలని అన్నారు. యూనియర్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, బత్తుల రామేశ్వరమ్మ, మశన్న, కొండయ్య, ఆర్మీ వెంకటయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

## కలవరపెడుతున్న చిరుతలు

**మళ్లీ చిరుతల అడుగు జాడలలో హడల్**

**అప్రమత్తంగా ఉండాలంటున్న ఫారెస్టు అధికారులు**

**బిజినేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:** మర్రిగట్టు అటవి ప్రాంతం నుండి శనివారం తెల్లవారుజామున మళ్లీ చిరుతలు రావడం గిరిజనులను కలవరపెడుతున్నాయి. మీకే తండా గ్రామ పంచాయతీ భీమునితండా సమీపంలో జరుగుతున్న ఎంజిఎల్ఐ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనుల సమీపంలో తిరిగి చిరుతల అడుగుజాడలతో గిరిజనులు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. తండాకు చెందిన కొందరు యువకులు ఉదయం వేళ పంట పొలాలకు వెళ్లిన సమయంలో కాలువ పనుల గట్లపై చిరుతలు సంచరించిన పాదముద్రలను గుర్తించారు. చిరుతలు కొన్ని రోజులుగా ఇక్కడే సంచరిస్తున్నాయని అటవిశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతానికి చిరుతలు రాకుండా చూడాలని కోరుతున్నారు. వ్యవసాయమే జీవనాధారంగా బతికే గిరిజనుల్లో పంట పొలాలకు వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అటవి ప్రాంతానికి సమీపంలో గిరిజన తండా ఉండడంతో తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. అటవి జంతువుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒంటరిగా ఎవరు రాత్రివేళ బయటకు రావద్దని చిరుతలు సంచరించే ప్రాంతాలకు వెళ్లొద్దని అటవి అధికారులు సూచిస్తున్నారు. అటవి ప్రాంతంలో వన్యప్రాణుల కోసం త్రాగునీటి సౌకర్యం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశామని, చిరుతల సంచారంపై నిఘాపెట్టి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## మార్నింగ్ వాకర్స్‌ను కలిసిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

**వనపర్తి ప్రతినిధి మార్చి 30 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం జూనియర్ కళాశాల గ్రౌండ్, పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్, ఏకో పార్క్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు బచురామ్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ వాకర్స్ ను కలుస్తూ బిజెపికి మద్దతుగా నిలబడాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్స్‌తో బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ వేగంగా అభివృద్ధి చెందాలంటే మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గద్దెనిక్కాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఐదవ స్థానంలో ఉన్న భారత్ మూడవ స్థానానికి చేర్చడమే గ్యారెంటీగా పెట్టుకున్న నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడాలని ఆర్థిక వ్యవస్థ పురోగమన దిశలో ఉండి పరిశ్రమలు ఏర్పాటుతో 140 కోట్ల జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువత ఉపాధి అవకాశాలతో అగ్రరాజ్యాలతో పోటీ పడడం ఖాయమని కావున అందరూ నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయంలో తెలంగాణరాష్ట్రంలోనే సూర్యాపేటతర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అత్యధిక కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని ఆసియాలోని ఒక మోడల్ ఐకాన్ బ్రిడ్జి సోమశిల దగ్గర నిర్మించబోతున్నారని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లాకూడా ఆర్థిక పురోగమన దిశలో దూసుకుపోతుందని బిజెపి పార్టీ లక్ష్యమైన 400 సీట్లలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంకూడా ఉండేలాకమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిగా అవకాశం వచ్చిన నన్ను ఆశీర్వదించి మోడీ ఆధ్వర్యంలో దేశ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకానాథ్ రెడ్డి మెంటపల్లిపురుషోత్తంరెడ్డి, ఏ రామన్ గౌడ్, సీతారాములు, సుమిత్రమ్మ, కూమారస్వామి, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, బాశెట్టి శీను, శ్రీనివాస్ గౌడ్ చిత్తారి ప్రభాకర్, పెద్దిరాజు ప్రవీణ్ కదిరే మధు కొమ్ము సామేలు సుగురు రాము విక్రమ్, విజయసాగర్ రాయన్న అరవింద్ రెడ్డి మోహన్సాగర్ గోవింద రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో ఇతర పార్టీలకు కాలం చెల్లు

**523 సర్వే నంబర్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా: మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**


పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 30 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహబూబ్‌నగర్ జిల్లా ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు ముక్తార్‌ఖాన్, శేఖర్, ఆరీఫ్, డబుల్ బెడ్రూం కాలనీ నుంచి పాండు, కళావతి ఆధ్వర్యంలో 200ల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని, మహబూబ్‌నగర్‌లో ఏ పార్టీకి ఇకస్థానం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. క్రిస్టియన్ కాలనీలోని 523 సర్వే నంబర్‌లో ఉన్న అన్ని సమస్యలను పార్లమెంట్ ఎన్నికల అనంతరం కోడ్ ముగిసిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అలాగే ప్లంబర్ అసోసియేషన్ సభ్యులకు కావాల్సిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, చేరికల కమిటి ఛైర్మన్ సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, సిజె బెనహర్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కరి అనిత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, వాజిద్, మహేష్, ఊర్మిళ, వెంకటేష్ పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని సద్వినియోగం చేయాలి

**-నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్‌కుమార్**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్‌లు కుమార్‌దీపక్, సీతారామారావు మరియు జిల్లా ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికలు 2024 నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందిగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈఓ కార్యాలయ వెబ్‌సైట్‌నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన వివరాలను ఎన్ఐసి ద్వారా పొందుపరిచి పోస్టల్ బ్యాలెట్‌కు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలోఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి సర్వీస్ ఓటర్లకు ఫారం 12అందించి ధరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటింగ్ వేసే విధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. అలాగే ఫారం 6, ఫారం7, ఫారం 8 ధరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా నిర్ణీత గడువులోగా ఆమోదించాలని అధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు తీసుకెళ్లాలి

**-సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు**


సమావేశంలో మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను నాయకులను అధిష్టానం మరిచిపోదని సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వెలుమ ఫంక్షన్‌హాల్‌లో బూత్ లెవల్ ఏజెంట్ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్‌చౌదరి, మంత్రి జూపల్లి కృష్ణారావులు మాట్లాడుతూ రాబోవు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి గిఫ్ట్ రూపకంగా మల్లురవిని పంపించాలని బూత్ లెవల్ ఏజెంట్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారెంటీలకు గాను 5 గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేస్తూ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పారీ అని వారు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బిఎల్ఏ ఏజెంట్లు గ్రామాల్లో, పట్టణాల్లో గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఒక సైనికుడిలా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాల బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో అప్పుల తెలంగాణగా చేశారే తప్ప ఏ ఒక్క బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగలేదని ప్రజలను మభ్య పెడుతూ మోసం చేశారే తప్ప న్యాయం జరగలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం ఏ సంక్షేమ కార్యక్రమం చేపట్టిన బడుగు, బల హీన వర్గాలకు లబ్ది చేసే కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నామని, అది జీర్ణించుకోలేక కొంత మంది ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. నేటి నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధమై కాంగ్రె స్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలిసే విధంగా కష్టపడా లని వారు కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, మందా జగన్నాథ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే అబ్రహం, గద్వాల్ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, మండల అధ్యక్షులు,

# 40 రోజులు కష్టపడదాం.. మల్లు రవిని గెలిపించుకుందాం!

**బిఎల్ఏల శిక్షణ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి30, ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానం నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న డాక్టర్ మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వనపర్తి, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల బిఎల్ఏ ల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు గత పదేళ్లుగా బిఆర్ఎస్ పాలనలో ఎన్నో పోలీస్ కేసులకు ఇబ్బందులకు తట్టుకొని గడిచిన ఎమ్మెల్యే ఎన్నికల్లో అహర్నిశలు పనిచేసి ఎమ్మెల్యేల గెలుపు కోసం పనిచేసినట్లుగానే మన ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం సైతం 40 రోజులు అహర్నిశలు కష్టపడి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన బిఎల్ఏ లకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే ఎజెండాగా పెట్టుకొని ప్రతి ఒక్కరూ పనిచేయాలని మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ తల్లి సోనియమ్మకు బహుమతిగా అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చం పేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎఐసీసీ జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు, టిపిసిసి వారు రూమ్ చైర్మన్ పవన్ మల్లాడి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసిలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

# ఎన్నికల ప్రవర్తనా నియామావళి కచ్చితంగా అమలు చేయాలి

- **ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..**
- **రాజకీయ సంబంధిత ప్లెక్సీలు, ఫోటోలు కేంద్రాల్లో కనిపించకూడదు**
- **వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మార్చి 30 ప్రభాతవార్త :** సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో (పీపీసీ) ఎన్నికల ప్రవర్తనా నియమావళికి వరుద్దంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వరయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల (పీపీసీ) ఇంఛార్జీలకు, వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి సొంత ఊర్లోనే సౌకర్యంగా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడమే ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రబీ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వరి ధాన్యం వస్తుందని అంచాన వేసినట్లు, అందుకు తగ్గినట్టుగా కొనుగోలు కోసం 244 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి మౌలిక సదుపాయలతో ఏప్రిల్ పదో తేదీ లోపు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా టోకెన్ పద్ధతిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలనిసూచించారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, టార్పలిన్లు, రైతులకు చలువ నీడ ఏర్పాట్లు, తాగునీరు, తెమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్ పోర్టు చేయాలనే అంశంపై అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫోటోలు, ఫ్లెక్సీలు కేంద్రాల వద్ద కనిపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తప్పనిసరిగా కనీస మద్దతు ధరకు సంబంధించిన వివరాలతో కూడిన ఫ్లెక్సీని అతికించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పెద్దల సమక్షంలో గొడవపడ్డ కాంగ్రెస్ నాయకులు


సమావేశంలో ఘర్షణ పడుతున్న నాయకులు, కార్యకర్తలు

**గద్వాల ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కె.ఎస్ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ స్థాయి కన్వీనర్ల శిక్షణా శిబిరంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గొడవ పడ్డారు. గద్వాల, అలంపూర్ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. అలంపూర్ నాయకులు గద్వాల నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని గద్వాల నాయకులు అడగడంతో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు కొప్పుల రాజు, మరికొంత మంది ఢిల్లీ పెద్దల సమక్షంలో గొడవ జరగడం గమనార్హం. జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, నాగర్‌కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి తదితరులు హాజరయ్యారు. స్టేజిపై ఒకరి తర్వాతఒకరు మాట్లాడుతుండగాగద్వాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధి లేచి నన్నెందుకు మాట్లాడనివ్వట్లేదని అలం పూర్ కాంగ్రెస్‌నాయకులను ఉద్దేశించిఅసభ్య పదజాలంతో మాట్లాడగా అలంపూర్‌నాయకులుమాజీ ప్రజాప్రతినిధిపై చేయి చేసుకున్నట్టు సమాచారం.

## స్వచ్ఛత లేని మిషన్ భగీరథ!


ఆకుపచ్చగా రంగులో సరఫరా అయిన మిషన్ భగీరథ నీరు

**చిన్నచింతకుంట, మార్చి 30 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చింది. కానీ మండలంలోని మిషన్ భగీరథలో స్వచ్ఛతను మరిచిందని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు స్వచ్ఛమైన వాగునీటికి ఆయా గ్రామ పంచాయతీలు సరఫరా చేస్తున్నాయి. ఈ మధ్య కాలంలో మిషన్ భగీరథ ద్వారా గ్రామాలలోని నీటి ట్యాంకులను మిషన్ భగీరథ నీటిని నింపి ఆయా కాలనీలకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీటిని త్రాగాలంటే ప్రజలు జంకుతున్నారు. మిషన్ భగీరథ నీటిని త్రాగి పుకలిస్తే జమ్మువాసన వస్తుంది. ఇటు మిషన్ పరిధి అధికారులు మాత్రం మిషన్ భగీరథ నీటిని ఫిల్టర్ చేసి సరఫరా చేస్తున్నామని చెబుతున్న ఆ నీటిని మాత్రం ప్రజలు తాగలేకపోతున్నరు. ఒకప్పుడు రామన్‌పాడు ప్రాజెక్టు వద్ద కృష్ణానదిని ఫిల్టర్ చేసి నీటిని సరిపడా చేసేవారు కానీ ఆ నీళ్లు బురదమయంగా ఉండడంతో గతంలో మండలంలోని 13 గ్రామ పంచాయతీలు మిషన్ భగీరథ నీళ్లు వద్దని గ్రామ సభల్లో తీర్మానాలు కూడా చేశారు. మిషన్ భగీరథ నీళ్లు వద్దు, వాగునీళ్లు ముద్దు అని వాగు పరివాహక గ్రామ ప్రజలు ముక్తకంఠంతో తెలుపుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు బురదమయంగా ఆకుపచ్చగా రావడంపై ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా శనివారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయగా 9వ వార్డులో మిషన్ భగీరథ నీళ్లు ఆకుపచ్చ రంగుతో పాటు బురదమయంగా సరఫరా కావడంతో ఆ నీటిని ఎలా త్రాగాలని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని మిషన్ భగీరథ నీటిని కాకుండా వాగు నీటిని సరఫరా చేయాలని ఆయా కాలనీల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## సత్తేశ్వర ఆశ్రమంలో అన్నదానం

**రాజాపూర్, మార్చి 30 ప్రభాతవార్త:** పలువురి జన్మదిన వేడుకలు, పెళ్లి రోజు వేడుకల శుభ సందర్భంగా జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్తేశ్వర అనాథ మానసిక దివ్యాంగుల సేవా ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్నారు. రాజాపూర్ బిఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్. శనివారం జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి డా. చర్లకోల్ల లక్ష్మారెడ్డి శ్వేతారెడ్డిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలో అన్నదానం నిర్వహించి మరోమారు తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. ఆశ్రమంలో అనాథ మానసిక దివ్యాంగులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించేందుకు కృషి చేస్తున్న బంగారి వెంకటేష్‌ను ఆశ్రమ నిర్వాహకులు అభినందిస్తున్నారు. తమ సేవాగుణాన్ని చాటుకుంటూ ఎన్నోసార్లు ఆశ్రమంలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులను గుర్తించి అన్నదానం నిర్వహిస్తున్న బంగారి వెంకటేష్‌ను ఈ సందర్భంగాఆశ్రమ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ముడా డైరెక్టర్లు శ్రీకాంత్, ఇంతియాజ్, బిఆర్ఎస్ జడ్చర్ల యువత విభాగం అధ్యక్షులు వల్లూరి వీరేష్, పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు రాచమళ్ల యాదగిరి, పార్టీ యువ నాయకులు శివ ముదిరాజ్, బాలు ముదిరాజ్, విజయ్‌కుమార్, మల్లేష్, పురుషోత్తం, రాజేష్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరిపంటకు కనీసం మద్దతు ధర ప్రకటించాలి

**మక్తల్, మార్చి 30 ప్రభాతవార్త:** ప్రభుత్వం వరి పంటకు 2700 మద్దతు ధర ప్రకటించాలి. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు వరి మద్దతు ధర 2200లతోపాటు క్వింటాలుకు రూ 500ల బోనస్ ఇస్తామని వాగ్దానం చేసింది. కావున వెంటనే ప్రకటన చేయాలి ఎందుకంటే ఈసారి యాసంగి పంట రోగాలతో పంట దెబ్బతిని రైతులు అల్లాడుతున్నారు. ఉన్న పంటకైనా మధ్యంతర ప్రకటించాలని తెలుగు దేశం పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రకటన చేయని ఎడల రైతు పక్షపాతిగా మద్దతు ధర ప్రకటించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నామని మధుసూదన్‌రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ రాజాపూర్ మండల వర్కింగ్ ఛైర్మన్‌గా విస్లావత్ గోపాల్ నాయక్



**రాజాపూర్, మార్చి30 ప్రభాతవార్త:** ఆదివాసి కాంగ్రెస్ రాజాపూర్ మండల వర్కింగ్ ఛైర్మన్‌గా రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామ పంచాయతీ విస్లావత్ తండాకు చెందిన విస్లావత్ గద్దం గోపాల్‌నాయక్‌ను నియమించినట్లు డిసిసి ఎస్టీ సెల్ జిల్లా ఛైర్మన్ విస్లావత్ లింగం నాయక్ పేర్కొన్నారు. ఆదివాసి కాంగ్రెస్ రాజాపూర్ మండల వర్కింగ్ ఛైర్మన్‌గా తనను నియమించడం పట్ల జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డికి, డిసిసి ఎస్టీ సెల్ జిల్లా ఛైర్మన్ విస్లావత్ లింగంనాయక్‌కు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా విస్లావత్ గోపాల్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**ఇటిక్యాల, మార్చి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోదండపురం, కొండేరు, ఇటిక్యాల, ఎర్రవల్లి పదవ బెటాలియన్ ఉన్నత పాఠశాలలో నాలుగవ పరీక్ష కేంద్రాలలో ఈనెల 18వ తేదీ నుండి కొనసాగిన పదవ తరగతి వార్షిక పరీక్షలు నేటితో ప్రశాంతంగా ముగిశాయి. నాలుగు పరీక్ష కేంద్రాలలో 616 మంది విద్యార్థులకు గాను పరీక్షలు ప్రారంభమైన నాటినుండి కూడా ఇటిక్యాల పరీక్ష కేంద్రంలో ఒకరు, ఎర్రవల్లి పదవ బెటాలియన్ పరీక్ష కేంద్రంలో ఒక్కరు చొప్పున ఆ విద్యార్థుల పరీక్షకు హాజరు కాలేదని ఫ్లయింగ్ స్క్వాడ్ ఎంఈఓ రాజు తెలిపారు. మండలంలో మొత్తం 19 ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు గాను 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 3 గురుకుల పాఠశాలలు, ఒకటి కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం, మరో రెండు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు మొత్తం 616 మంది బాలికలు, బాలురు ఈనెల 18వ తేదీ నుండి 30వతేదీ వరకు కొనసాగిన పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. మొదటి నుండి 2 కేంద్రాలలో ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు.